# విద్యుత్ స్తంభాలను ఢీ కొట్టిన కారు

- యువకుడి మృతి
- నలుగురికి తీవ్ర గాయాలు



ప్రమాదంలో ధ్వంసమైన కారు

భూదాన్ పోచంపల్లి డిసెంబర్ 21: అతి వేగంతో కారు అదుపు తప్పి స్తంభాలు ఢీ కొనడంతో వ్యక్తి మృతి చెందడంతో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.జలాల్‌పూర్ గ్రామానికి చెందిన సారం ప్రశాంత్ ( 19) నాయనమ్మ చందుపట్లలో పక్షవాతం వైద్యం కోసం దవాఖానలో చూపించడానికి కారును అద్దెకు తీసుకున్నాడు. బుధవారం రాత్రి స్నేహితులు నర్రా శివ (20), నర్రా శ్రీకాంత్, నర్రా రాఘవేందర్ (15), శాపాక నవదీప్‌ను వాహనంలో ఎక్కించుకొని వెళ్తున్నాడు. పోచంపల్లికి వెళ్లి తిరిగి వస్తుండగా బుధవారం రాత్రి విద్యుత్ సబ్‌స్టేషన్ మూల మలుపుల వద్ద వాహనం అదుపు తప్పి పక్కనే ఉన్న వెంచర్‌లోకి దూసుకెళ్లి రెండు విద్యుత్ స్తంభాలను ఢీ కొట్టింది. ప్రమాదంలో విద్యుత్ స్తంభం విరగగా, మరో విద్యుత్ స్తంభం భూమిలో నుంచి పికిలించుకొని వెళ్లి కారుపై పడింది. దాంతో కారులోఉన్న కేసరం ప్రశాంత్ అక్కడికక్కడే మృతి చెందాడు. మిగిలిన నలుగురు కారులో చిక్కుకోగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలతో కింద పడిపోయారు. వాహనం పూర్తిగా దెబ్బతింది. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో హుటా హుటిన సంఘటన ప్రదేశానికి చేరుకున్నారు. విద్యుత్ సిబ్బందిని పిలిపించి కరెంటు సరఫరాను నిలిపివేయించి కారు పైన పడిన కరెంటు తీగలను తొలగించారు. వారిలోనర్రా శివ పరిస్థితి విషమంగా ఉంది. ముగ్గురికి తీవ్ర గాయాలు కావడంతో స్థా నిక ఆస్పత్రికి తరలించారు. మృతుడిని భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించామని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ విక్రం రెడ్డి తెలిపారు.



ప్రశాంత్(ఫైల్)

## విద్యార్థులకు వైద్యపరీక్షలు

వలిగొండ, డిసెంబర్21: మండలంలోని గొల్నెపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల, నెమిలకాల్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల ఆరోగ్య సంక్షేమం కోసం దివీస్ కంపెనీ చౌటుప్పల్ సహకారంతో గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. అనంతరం విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగ్స్. సాండిల్స్( పాదరక్షలు) అందజేశారు. ఉచిత వైద్య శిభిరంలో నెమిలకాల్వ సర్పంచ్ వంగాల భిక్షపతి గౌడ్ పాల్గొని మాట్లాడుతూ విద్యాభివృద్ధితో పాటు విద్యార్థుల ఆరోగ్య సంక్షేమం కృషి చేస్తున్న దివీస్ కంపెనీ సేవలు అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ జయంత్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నెమిలకాల్వలో వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**WANTED**

★ రామకృష్ణ గ్రూపు (A.P, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబికేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. 9281452762, 9515108830.
NT-314474

**PLOT FOR SALE**

800 Sq.Yds (120x60 feet) East facing 30 feet Road, prime location, Near Nalgonda public school, సూర్యనగర్ కాలనీ, నల్లగొండ నందు కలదు. సంప్రః 6303025110, 9888808442.
NLG-310842

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**CHANGE OF NAME**

I GADDPATI SUDHAKER S/O. CHINA MARAIAH (OLD NAME) R/O. H.No.3-4, Pandenapally Village, Kattangoor Mandal, Nalgonda District. Vide Affidavit Dated 21/12/2023 Sworn Before Notary/Advocate Bachu Venkataramana Changed my name GADDAPATI SUDHAKAR, S/O.CHINA MARAIAH (NEW NAME)

**ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది**

బొడ్డు మణికంఠ తండ్రి నరసింహారావు, నాకు సంబంధించిన ఒరిజినల్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నెం.5608/2023 గలది కోదాడ నుండి చింతలపాలెంకి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా పోయినది. దొరికినవారు సంప్రదించగలరు. 6300233913.
NLG-

**FLAT FOR SALE**

★ HAYATHNAGAR: Walkable Distance, Vijayawada Highway, Beside Bus Stop, Sup. Luxurious 3 BHK Flats, Ready to move, 2 side 30' Rd. Ph: 9247326642 / 9849801477.
NT-314488

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059
మిర్యాలగూడ : 9182777059

# వెదజల్లే పద్ధతి వైపు రైతుల మొగ్గు

- ఎకరానికి రూ.10 వేల వరకు ఆదా
- పెరుగుతున్న దిగుబడి

రాజాపేట, డిసెంబర్ 21 : సాగులో కూలీల కొరత, పెట్టుబడులు తగ్గించుకునేందుకు రైతులు ఆధునిక పద్ధతుల వైపు దృష్టి సారిస్తున్నారు.మండలంలోని కొందరు రైతులు సంప్రదాయ పద్ధతిలో నాటు వేయకుండా నేరుగా దుక్కి దున్ని విత్తనాలు వెద వేసే విధానాన్ని అవలంబిస్తున్నారు. ఈ విధానంలో ఎకరానికి దా దాపు రూ.10 వేల వరకు ఖర్చు తగ్గుతుందని కలుపు పెరుగకుండా ఎప్పటికప్పుడు సరైన యాజమాన్య పద్ధతులను పాటిస్తున్నారు. రాజాపేట మండలంలోని బేగంపేట, రేణికుంట, జాల, కొత్త జాల, సింగారం, నర్సాపురం గ్రామాల్లో సంప్రదాయ పద్ధతులోని నాటు పద్ధతుల్లో కాకుండా వెద పద్ధతిలో వరిపంట సాగుకు శ్రీకారం చుట్టారు. ఇందులో నారు పెంచడం అవసరం ఉండదు. ఖర్చు తగ్గించుకునేందుకు పోలాన్ని దు న్ని అనంతరం వరి విత్తనాలకు రెండు రోజులు నీళ్లల్లో నాన్చి మొలక విత్తనాలను వెద జల్లే పద్ధతిని అవలంబిస్తున్నారు. సంప్రదాయ పద్ధతిలో వరిసాగు చేస్తే ఎకరానికి 25 నుంచి 30 కిలోల వరకు విత్తనాలు అవసరమవుతాయి. వెద పద్ధతి పాటిస్తే 10 నుంచి 13 కిలోల వరి విత్తనాలు సరిపోతున్నాయి. కలుపు నివారణ కోసం విత్తనాలు వెదజల్లిన రెండు రోజులకు కలుపు మందు చల్లుతున్నారు. వెదజల్లే విధానంతో కూలీల సమస్యను అధిగమించడంతో పాటు ఎకరానికి సుమారు రూ.13 వేల ఖర్చు తగ్గుతుందని రైతులు చెబుతున్నారు. కలుపు మందు, వేల వరకు ఖర్చు వస్తుండడంతో ఆయా గ్రామాల రైతన్నలను ఆదర్శంగా తీసుకోని మరి కొన్ని గ్రామంలో వెదసాగు పద్ధతివైపు మరికొంత మంది రైతులు మొగ్గు చూపుతున్నారు.



బేగంపేటలో విత్తనాలను వెదజల్లుతున్న రైతు శ్రీనివాస్‌గౌడ్

### వెద పద్ధతిలో అధిక దిగుబడి

రెండేండ్లుగా విస్తారంగా వర్షాలు కురివడంతో చెరువులు కుంటలు నిండి భూగర్భ జలాలు పెరిగాయి. దాంతో గ్రామంలో వరి సాగు విస్తీర్ణం బాగా పెరిగి కూలీల కొరత నెలకొంది. పెట్టుబడి తగ్గించుకునేందుకు వెదసాగు వైపు మొగ్గు చూపుతున్నారు. పెట్టబడి, కూలీల ఖర్చులు బాగాతగ్గాయి. నాకు ఉన్న మూడు ఎకరాలల్లో గత ఏడాది నుంచి వెదసాగు పద్ధతి అవలంబిస్తుడడంతో అధిక దిగుబడి సాధిస్తున్నాను.

–జెల్ల శ్రీనివాస్‌గౌడ్

## గర్భిణులకు న్యూట్రిషన్ కిట్ల అందజేత

ఆత్మకూరు(ఎం),డిసెంబర్ 21 : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణుల కోసం ప్రభుత్వం అందజేసిన న్యూట్రిషన్ కిట్లను గురువారం మండల వైద్యాధికారి విలియం కేరీ అందజేశారు. కిట్టులో ఐరన్ సిరఫ్, ఖర్జూర పండ్లు, ఆర్లిక్స్, అల్బోండోజోల్ మత్రలు ఉన్నాయని వైద్యాధికారి తెలిపారు. కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం సూపర్‌వైజర్ సాంబులమ్మ, ఏఎన్ఎంలు మమత, మీనా, ఆశ కార్యకర్తలు శాహిన్, సరిత, భాగ్యమ్మ, శిరీష పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్‌కు ఎంపికైన విద్యార్థులు

## అక్రమ కట్టడం తొలగింపు

రాజాపేట, డిసెంబర్ 21 : మండల కేంద్రంలో వివేకానంద విగ్రహం వెళ్లే దారిలోని ఆర్ అండ్ బీ రోడ్డును అక్రమించి కొన్‌రెడ్డి చెరువు గ్రామానికి చెందిన పిట్టల జయరాములు ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా కట్టడాలు నిర్మాణం చేపట్టాడు. దాంతో గురువారం పంచాయతీ అధికారులు కట్టడాన్ని తొలగించారు.

## లియో క్లబ్ కమిటీ ఎన్నిక

రామన్నపేట, డిసెంబర్ 21 : రామన్నపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 40 మంది విద్యార్థులతో నూతన లియో క్లబ్‌ను ఏర్పాటు చేశారు. లయన్స్‌క్లబ్ ఉపాధ్యక్షుడు పి.భాస్కర్‌రావు, జిల్లా కోఆర్డినేటర్ బి.వెంకటేశం ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రావుల తిరుమల్లేశ్, ఉపాధ్యక్షుడిగా పగడాల వివేక్‌వర్ధన్, తాళ్లపూజ, ప్రధాన కార్యదర్శిగా నెల్లుట్ల యశ్వంత్, కోశాధికారిగా రాపోలు అభినవ్ ఎన్నికయ్యారు.




లియోక్లబ్ సభ్యులతో లయన్స్‌క్లబ్ బాధ్యులు

## నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాసం

నేరేడుచర్ల, డిసెంబర్ 21 : నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ జయబాబుపై జనవరి 11న ఉదయం 11గంటలకు అవిశ్వాసం తీర్మానం ప్రవేశపెట్టనున్నట్లు హుజూర్‌నగర్ ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నేరేడుచర్ల మున్సిపాలిటీలో మొత్తం 15మంది మున్సిపల్ కౌన్సిలర్లు ఉండగా 10మంది కౌన్సిలర్లు జయబాబుపై అవిశ్వాసం తీర్మానం ప్రవేశపెట్టాలని కోరుతూ కలెక్టర్‌కు ఇటీవల దరఖాస్తు చేస్తున్నట్లు తెలిపారు. ఆయన సూచన మేరకు మున్సిపాలిటీ యాక్ట్–2019 ప్రకారం అవిశ్వాసం తీర్మానం ప్రవేశపెట్టి అదే రోజు నూతన మున్సిపల్ చైర్మన్‌ను ఎన్నుకొనుట్లు తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్ చల్లా శ్రీలతారెడ్డి తన వైస్ చైర్మన్ పదవి, కౌన్సిలర్‌కు రాజీనామా చేసినందున అదేరోజు వైస్ చైర్మన్‌ను సైతం ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.

## ఆర్థికసాయం


ఆత్మకూరు(ఎం),డిసెంబర్ 21 :మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఉగ్గే భిక్షపతి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. దాంతో మండలంలోని సారగండ్లగూడెం గ్రామానికి చెందిన యువజన సంఘం నాయకుడు నరేశ్ గురువారం రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు కార్యక్రమంలోసర్పంచ్ జన్నాయికొడె నగేశ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ యాస లక్ష్మారెడ్డి, నాయకులు పోతగాని మల్లేశం,రాచమల్ల సత్తయ్య, ఎద్దు వెంకటేశ్వర్లు, శ్రీను, స్వామి, మహేశ్, రాజు పాల్గొన్నారు.



ఆత్మకూరు(ఎం)లో ఆర్థికసాయం అందజేస్తున్న యువజన సంఘం నాయకుడు నరేశ్

## విశ్వవాణి చర్చి వార్షికోత్సవ సంబురం

గుండాల, డిసెంబర్ 21: మండల కేంద్రంలోని విశ్వవాణి చర్చి 20వ వార్షికోత్సవం గురువారం క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేసి కేక్ కట్ చేశారు. పాస్టర్లు సురేశ్, వెంకటేశ్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు చూపిన శాంతి మార్గం అచరణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవులు దార సతీశ్, పందుల భాస్కర్, పందుల యాదమ్మ, పందుల లూధియా, దార అనిల్, ఎ. అబ్రహం పాల్గొన్నారు.



విశ్వవాణి చర్చిలో కేక్ కట్ చేస్తున్న క్రైస్తవులు

## నేడు బీబీనగర్ మండల సర్వసభ్య సమావేశం

బీబీనగర్, డిసెంబర్ 50 : మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ శ్రీవాణి ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.